ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

MHR TV

మెదక్ సంపుటి : 18 సంచిక : 308 శనివారం, జులై 5, 2025 పేజీలు:4 వెల: 1 రూ/

Published from Hyderabad, Medak Nalgonda, Karimnagar, Warangal, Khammam



## హిమాచల్‌లో జల ప్రళయం

**69 మంది బలి, రూ.400 కోట్ల ఆస్తి నష్టం**

**షిమ్లా** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు హిమాచల్ ప్రదేశ్‌ను ముంచెత్తుతున్నాయి. ఈ ప్రకృతి బీభత్సంలో ఇప్పటివరకు 69 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా రూ.400 కోట్లకు పైగా ఆస్తి నష్టం వాటిల్లినట్టు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ ప్రాథమికంగా అంచనా వేసింది. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విపత్తులో మండి జిల్లా అత్యంత తీవ్రంగా ప్రభావితమైంది. ముఖ్యంగా తునాగ్ సబ్-డివిజన్‌లో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. విద్యుత్, తాగునీటి సరఫరా వ్యవస్థలు దెబ్బతిన్నాయి. ఒక్క మండి జిల్లాలోనే సుమారు 40 మంది గల్లంతైనట్లు సమాచారం. అక్కడి ఒక గ్రామం

2లో..

## స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తల గెలుపు బాధ్యత నాదే

**- గ్రూపు రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు**




**హైదరాబాద్** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల శంఖారావం పూరించారు. నాయకులంతా ప్రజల్లో ఉంటూ పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. కొత్త వచ్చిన వారితో ఎలాంటి సమస్య ఉండని వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయని అందరికీ పదవులు వస్తాయని చెప్పుకొచ్చారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన సామాజిక న్యాయ సభలో కీలక వ్యాఖ్యలు చేసారు. ఎన్నో ఆశలతో కాంగ్రెస్‌కు ఓటు వేసిన ప్రజలకు మంచి చేయడమే ధ్యేయంగా పాలన సాగుతోందని చెప్పుకొచ్చారు రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన మొదటి నుంచి కాంగ్రెస్ తప్పులు చేస్తే బద్నాం చేద్దామని చాలా మంది ఎదురు చూశారని అన్నారు. కానీ వారికి ఎక్కడా దొరక్కుండే ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని వివరించారు. ఉద్యోగాల కల్పనలో కూడా ఎవరూ చేయని విధంగా చేశామని తెలిపారు. అన్నింటిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ శ్రేణులపై ఉందని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా అంతా ఏకతాటిపైకి వచ్చి పని చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పక్క పార్టీ నుంచి వచ్చిన నేతలు, ఇప్పటికే ఉన్న నేతలతో విభేదాలు వద్దని సూచించారు. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరుగుతున్నాయని చెప్పారు. ప్రజల్లో ఉండి కష్టపడిన ప్రతి ఒక్కరికీ కచ్చితంగా న్యాయం చేసే బాధ్యత తాను తీసుకుంటానని వివరించారు. విభేదాలు పక్కన పెట్టి పార్టీ విజయం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీ ఎదుగుదల కోసం పని చేసవారికి తప్పక గుర్తింపు ఉంటుందన్నారు రేవంత్ రెడ్డి. మహిళా రిజర్వేషన్ అమలు అవుతుందని వచ్చే ఎన్నికల్లో 50మందికిపైగా మహిళా నాయకులు అసెంబ్లీ అడుగు పెట్టబోతున్నారని అన్నారు. అందులో చాలా మంది మంత్రులు కూడా అవుతారని తెలిపారు. ఇప్పటి నుంచి ఆ దిశగా ఆలోచన చేసి ప్రజల్లో ఉంటూ పార్టీ విజయం కోసం పని

2లో..

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

**అల్లూరి జయంతి వేడుకల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**



**హైదరాబాద్** హనుమంతుడి స్ఫూర్తితోనే పాకిస్థాన్‌పై 'ఆపరేషన్ సిందూర్'ను విజయవంతంగా పూర్తి చేశామని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. ఈ ఆపరేషన్ ద్వారా పాకిస్థాన్‌తో పాటు యావత్ ప్రపంచానికి భారత్ బలమేంటో స్పష్టంగా చూపించామని ఆయన అన్నారు. మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ, "మేము పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను మాత్రమే లక్ష్యంగా చేసుకున్నాం తప్ప, అక్కడి సాధారణ పౌరులను కాదు" అని స్పష్టం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు పోరాట పటిమను రాజ్‌నాథ్ సింగ్ కొనియాడారు."భారతదేశం

2లో..

## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా

**భారత సైన్యం కీలక వ్యాఖ్యలు**




**న్యూఢిల్లీ** పాకిస్థాన్‌ను చైనా తమ ఆయుధాలను పరీక్షించేందుకు ఒక ప్రయోగశాలగా మార్చుకుందని, అయితే కీలక సమయాల్లో ఆ ఆయుధాలు విఫలమవుతున్నాయని భారత సైన్యం సంచలన విషయాలు వెల్లడించింది. పాక్‌కు చెందిన 81 శాతం సైనిక సంపత్తి డ్రాగన్ దేశం సరఫరా చేసిందేనని స్పష్టం చేసింది. ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ ఆర్ సింగ్ ఇటీవల జరిగిన పరిణామాలపై మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. "మనకు వాస్తవంగా ముగ్గురు శత్రువులు. అందులో పాకిస్థాన్ మొదటిది. దానికి చైనా నుంచి అన్ని విధాలా సహాయం అందుతోంది. పాక్ వద్ద ఉన్న 81 శాతం సైనిక హార్డ్‌వేర్ చైనా నుంచి వచ్చిందే. తమ సైనిక పరిజ్ఞానాన్ని పరీక్షించుకునేందుకు పాక్‌ను చైనా ఒక ల్యాబ్‌లా వాడుకుంటోంది" అని ఆయన అన్నారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పుడు, డీజీఎంఓ స్థాయి చర్చల సమయంలో భారత సైనిక వ్యూహాలకు

2లో..

## ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష

**ప్రజా సమస్యలపై నేతలతో చర్చ**

- రాష్ట్రంలో రైతుల ఇబ్బందులు, సాగునీటిపై ప్రధానంగా ఆరా
- యూరియా కొరత, బనకచర్ల అంశంపై నేతల నుంచి ఫీడ్‌బ్యాక్
- సమావేశంలో కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ముఖ్య నేతలు



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రిలో చేరినప్పటికీ రాష్ట్ర రాజకీయాలు, ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శుక్రవారం తనను పరామర్శించేందుకు వచ్చిన పార్టీ ముఖ్య నేతలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై ఆయన ఆసుపత్రిలోనే సుదీర్ఘంగా చర్చించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

**హైదరాబాద్** నీరసం, జ్వరంతో ఆస్పత్రిలో చేరిన భారత రాష్ట్ర సమితి చీఫ్ కేసీఆర్ కోలుకున్నారు. తనను పరామర్శించేందుకు వచ్చిన నేతలతో ఆస్పత్రిలోనే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. రాజకీయ పరిణామాలపై మాట్లాడారు. ప్రజా సమస్యల గురించి చర్చించారు. యూరియా కొరత అంశం గురించి పార్టీ నేతల్ని అడిగి తెలుసుకున్నారు. పార్టీ నేతలు, ఉద్యమకారుల నుంచి కేసీఆర్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. కేసీఆర్ గురువారం సాయంత్రం తీవ్ర జ్వరంతో యశోధా

2లో..

## మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

**- టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ ధీమా**



**హైదరాబాద్** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో మళ్లీ 90 స్థానాల్లో గెలిచి అధికారం నిలబెట్టుకోవడం ఖాయమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని, దాంతోనే ప్రజల మద్దతు తమకు లభిస్తుందని ఆయన అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ పార్టీ సామాజిక న్యాయానికి

2లో..

## మేం మద్దతిచ్చినా.. పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

**- మోదీ, కేసీఆర్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు**

- మణిపూర్‌కు వెళ్లని ప్రధాని 42 దేశాలు తిరిగారని ఎద్దేవా
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నిలబెట్టుకుంటోందని వెల్లడి
- దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని స్పష్టీకరణ
- దేశం కోసం గాంధీ కుటుంబం ప్రాణత్యాగం చేసిందని గుర్తుచేశారు



**హైదరాబాద్** గత ఎన్నికల్లో బీఆర్ఎస్ లేదా బీజేపీ అధికారంలోకి వస్తుందని ఊహాగానాలు వినిపించాయి. కానీ కాంగ్రెస్ ఆ రెండు పార్టీలను ఓడించి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే అన్నారు. ఎల్బీ స్టేడియంలో జరిగిన కాంగ్రెస్ బహిరంగసభలో కర్గే ప్రసంగంచారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క నుంచి

2లో..

## నాలాలు పొంగొద్దు.. వరద ముంచెత్తొద్దు

**వరద ముప్పు ప్రాంతాల్లో పర్యటించిన హైడ్రా కమిషనర్**

**హైదరాబాద్** హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాలానగర్ ప్రాంతంలో ఆకస్మిక పర్యటన చేపట్టారు. అధికారుల బృందం, కాంగ్రెస్ నాయకులతో కలిసి వినాయకనగర్ కాలనీలోని గడ్డి చేను స్థలానికి ఆనుకొని ఉన్న నాలాను పరిశీలించడానికి వెళ్లారు. అయితే నాలా వద్దకు వెళ్లే దారికి గేట్లు వేసి తాళాలు వేయడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితిని గమనించిన కమిషనర్ రంగనాథ్, గేటుకు వేసిన తాళాన్ని పగలగొట్టాలని అధికారులను వెంటనే ఆదేశించారు. ఈ సమయంలో ఆనంద్ రెడ్డి అనే వ్యక్తి హుటాహుటిన అక్కడికి రావడంతో.. గేటుకు తాళం వేయడం ఏ మాత్రం సరికాదని హైడ్రా కమిషనర్ ఆయనను తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం తాళాలు తీసి లోపలికి వెళ్లి, నాలా ఆక్రమణలను తక్షణమే తొలగించాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఆ తర్వాత వినాయక

2లో..



## చిన్నారుల భవిష్యత్తు బలపరిచే

# అంగన్‌వాడీ సేవలు



రాజేంద్రనగర్, : మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్‌లోని పద్మశాలిపురం అంగన్‌వాడీ సెంటర్–1లో శుక్రవారం బరువు తక్కువగా ఉన్న చిన్నారుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్ కూడికల రాజేశ్వరీ చిన్నారులకు బాలామృతం, గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె చిన్నారుల బరువు, పొడవు కొలతలు తీసుకున్నారు. చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకతను ఆమె వివరించారు.

# స్థానిక సమస్యలను పరిష్కరించండి

జూబ్లీహిల్స్,: జూబ్లీహిల్స్ డివిజన్ బసవతారకనగర్లో నాలా పూడికతీత పనులు చేపట్టాలని ప్రజలు కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ను కోరారు. పలువురు బస్తీ నేతలు ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే డివిజన్లో నూతన సీసీ రోడ్లు వేయాలని కోరారు. దీంతో కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కు ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. రెండు రోజుల్లో బసవతారక నగర్ కు వచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు

# వంగవీటి మోహన రంగా జయంతి ఉత్సవాలు



కుత్బుల్లాపూర్,: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో శుక్రవారం వంగవీటి మోహన రంగా జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్సవాలల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.

# ఘనంగా స్వామి వివేకానంద వర్ధంతి

యాకత్‌పురా,: ఐఎస్ సదన్ డివిజన్ లోని గవర్నమెంట్ ప్రెస్ కాలనీ చౌరస్తా వద్ద శుక్రవారం కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులు జితేందర్ రెడ్డి, విజయ్ కుమార్, మహేందర్ రెడ్డి, శంకర చారి, వెంకటేశ్వర రెడ్డి, నవీన్, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు..

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేసేందుకు టీజీపీఎస్సీ సమాయాత్తమవుతోంది. పాఠశాల విద్యాశాఖ పరిధిలో దాదాపు 24 డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ల (డిప్యూటీ ఈఓ) పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు 110 అధ్యాపకులు, 8 పీడీ పోస్టులు సైతం ఖాళీగా ఉన్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ పోస్టుల భర్తీకి త్వరలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు విద్యాశాఖ ఇప్పటికే టీజీపీఎస్సీకి అందించింది. నిజానికి, పాఠశాల విద్యాశాఖ పరిధిలో డిప్యూటీ ఈఓలు, ప్రభుత్వ డైట్, బీఈడీ కళాశాలలు, ఎస్సీఈఆర్టీలోని అధ్యాపకులు, సీనియర్ అధ్యాపకులతోపాటు మొత్తం 134 పోస్టులను టీజీపీఎస్సీ ద్వారా భర్తీ చేసేందుకు ఆర్థికశాఖ 2022లోనే అనుమతి ఇచ్చింది.ఇందులో 24 డిప్యూటీ ఈఓ, 110 అధ్యాపక, సీనియర్ అధ్యాపక పోస్టులు ఉన్నాయి. ఈ 134 పోస్టులతో పాటు తాజాగా దోమలగూడలోని ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీల్లో 8 ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పోస్టులు భర్తీ చేసేందుకు కమిషన్‌కు ప్రతిపాదనలు అందాయి. మొత్తంగా 142 పోస్టులకు త్వరలోనే 5 వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి.ఉమ్మడి తెలంగాణ పరిధిలో మొత్తం 72 డిప్యూటీ ఈఓ పోస్టులు ఉండేవి. ఒక్కో రెవెన్యూ డివిజన్‌కు ఒకటి చొప్పున గతంలో కేటాయించారు. ప్రస్తుతం హైదరాబాద్ జిల్లాలో రెవెన్యూ డివిజన్లు రెండే ఉన్నప్పటికీ.. జనాభా, పాఠశాలలు సంఖ్య ఎక్కువగా ఉన్నాయి. దీంతో హైదరాబాద్ ఒక్క జిల్లాకే ఏకంగా 12 పోస్టులు రానున్నాయి. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్రంలో రెవెన్యూ డివిజన్లు పెరిగాయి. దీంతో 28 పోస్టులను మంజూరు చేయాలని 2 రోజుల క్రితం పాఠశాల విద్యాశాఖ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ప్రస్తుతం 33 జిల్లాలకు కలిపి కేవలం 12 డీఈఓ పోస్టులే ఉన్నాయి. అదనంగా మరో 21 పోస్టులను మంజూరు చేయాలనీ ప్రతిపాదనలు చేశారు. మొత్తంగా త్వరలోనే 28 డిప్యూటీ ఈఓ, 21 డీఈఓ పోస్టుల భర్తీకి ప్రకటన రానుంది

# గులాబిలో చీలక ఆనవాళ్లు..

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ లో చీలిక స్పష్టంగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ లో కేసీఆర్ తర్వాత కేటీఆర్ నాయకత్వాన్ని తాను అంగీకరించే ప్రశ్నే లేదని కల్వకుంట్ల కవిత స్పష్టం చేస్తున్నారు. ఓ టీవీ చానల్ కు ఇచ్చిన పాడ్ కాస్ట్‌లో తన అభిప్రాయాలను స్పష్టంగా చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ నిర్మాణంలో తన పాత్ర ఉందని.. ఇక ముందు కూడా ఉంటుందని.. బీఆర్ఎస్ పార్టీ తనదని కవిత వ్యాఖ్యానించారు. కవిత చేసిన వ్యాఖ్యలు ఆమె రాజకీయ పయనం విషయంలో ఎంత స్పష్టంగా ఉన్నారో అర్థం చేసుకోవచ్చని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి. తనను బీఆర్ఎస్ పార్టీకి దూరం చేసే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉంటున్న తన అనుచరుల్ని పార్టీ ఆఫీసులోకి రానివ్వడం లేదన్నారు. కవిత మనుషులకు తెలంగాణ భవన్ లో పనేమిటని ప్రశ్నిస్తున్నారని ఆమె అంటున్నారు. పార్టీలో ప్రస్తుతం తనను ఎవరూ పట్టించుకోవడం లేదని ఆమె నేరుగానే చెబుతున్నారు. కొత్త పార్టీ ఆలోచనల్లేవు అని బలంగా చెప్పారు కానీ.. బీఆర్ఎస్ పార్టీ తనదేనని అంటున్నారు. పార్టీలో తనకెదురైనా.. ఎదురవుతున్న పరిస్థితులు.. తండ్రి కేసీఆర్ కూడా పట్టించుకోవడం లేదని కవిత పరోక్షంగా చెప్పారు. కేటీఆర్‌తో తనకు మాటలు లేవన్న విషయాన్ని అంగీకరించారు. పార్టీ విషయాలను ఇంటర్నల్‌గా మాట్లాడాలని కేటీఆర్ అంటున్నారని..తాను ఇంటర్నల్ గా మాట్లాడినవన్నీ బయటకు వస్తున్నాయన్నారు. తాను రాసిన లేఖ బయటకు ఎలా వచ్చిందని కవిత .. నేరుగా కేటీఆర్‌ను ప్రశ్నించారు. తనను పార్టీకి దూరం చేసేందుకు ఓ శక్తి బలంగా ప్రయత్నిస్తోందని కవిత అనుమానాలు వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలపై తనపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారం, ట్రోల్స్ గురించి తండ్రి కేసీఆర్‌కు చెప్పానని.. ఈ ట్రోలింగ్ ను ఆపాలని కఠిన చర్యలు తీసుకోవాలని కోరానన్నారు. కానీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని కవిత చెబుతున్నారు. ఫోన్ ట్యాప్ విషయంలో తన సన్నిహితులకు సిట్ అధికారులు ఫోన్లు చేసి.. వాంగ్మూలం ఇవ్వాలని కోరారన్నారు. ఫోన్ ట్యాపింగ్ జరిగి ఉంటుంది కానీ దానికి తన తండ్రి కేసీఆర్ కు సంబంధం ఉందని అనుకోవడం లేదని.. ఆయన గొప్పవారన్నారు.

# నాలాలు పొంగొద్దు.. వరద ముంచెత్తొద్దు

నగర్, కళ్యాణ్ నగర్ వద్ద ఉన్న నాలాలను కూడా ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. నాలాలను అడ్డుకుని నిర్మాణాలు చేపట్టడం, వ్యర్థాలు వేయడం వంటివి వరదలకు కారణమవుతాయని అలాంటి వాటిని ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ నాలా ఉన్న ప్రాంతంలో ఎక్కడ ఖాళీ స్థలం ఉన్నా, అక్కడ ఉన్న ఆక్రమణలను తక్షణమే తొలగిస్తామని అన్నారు. నాలా లోపల పేరుకుపోయిన స్లిల్ట్‌ను (పూడికను) కూడా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారం రోజుల్లో స్థానిక కాలనీ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేస్తామని వారి అభిప్రాయాలను తీసుకుంటామని తెలిపారు. నాలా మొత్తం పొడవునా డ్రోన్ కెమెరాతో వీడియో చిత్రీకరించి ఆక్రమణలను స్పష్టంగా గుర్తించే ప్రక్రియను చేపడతామని ఆయన వెల్లడించారు. నాలా ఆక్రమణల విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీ పడేది లేదని కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇది నగరంలో వర్షాకాలంలో తలెత్తే వరద సమస్యలను నివారించడంలో హైడ్రా నిబద్ధతను తెలియజేస్తుంది. ఈ కఠినమైన వైఖరితో భవిష్యత్తులో ఇలాంటి ఆక్రమణలకు చెక్ పెట్టాలని రంగనాథ్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

# మళ్లీ 90 సీట్లతో మాదే అధికారం

పెద్దపీట వేస్తుందని చెప్పడానికి పదవుల పంపణీనే నిదర్శనమని అన్నారు. అగ్రవర్ణ నేతకు ముఖ్యమంత్రి పదవి, బీసీ వర్గానికి చెందిన తనకు పీసీసీ అధ్యక్ష పదవి, నలుగురు దళితులకు మంత్రివర్గంలో స్థానం, మరో దళిత నేతకు స్పీకర్ పదవి ఇవ్వడమే దీనికి నిదర్శనమని ఆయన వివరించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా 'సామాజిక న్యాయ సమరభేరి' పేరిట భారీ సభను నిర్వహించనున్నట్లు మహేశ్ గౌడ్ ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేస్తారని తెలిపారు. పార్టీ కొత్తగా పదవులు ఇచ్చిన నేతలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## మిర్యాలగూడలో దొడ్డి కొమరయ్య

# వర్ధంతి కార్యక్రమం

మిర్యాలగూడ, : మిర్యాలగూడ పట్టణం బీసీ భవనంలో బీసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాక ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో దొడ్డి కుమరయ్య 79 వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్, బీసీ జేఏసీ కో కన్వీనర్ దాసరాజు జయరాజు, బీసీ సంఘం నాయకులు, జ్వాలా, కస్తూరి ప్రభాకర్, బంటు కవిత, కే సురేష్ యాదవ్, ఊరి బండి శ్రీనివాస్, పున్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

దేవరకొండ, : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం హైదరాబాద్– విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఒక దానికి ఒకటి ఐదు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. విజయవాడ నుండి హైదరాబాద్ వెళుతున్న బ్రీజా కార్ రెడ్డి బావి స్టేజి వద్ద సడన్ బ్రేక్ వేయడంతో ఒకదానికొకటి మూడు కార్లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి అపాయం సంభవించలేదు.

## మాజీ మంత్రి వేముల సమక్షంలో

# భారీగా చేరికలు

బాల్కొండ, : బాల్కొండ నియోజకవర్గంలో శుక్రవారం నాడు వివిధ మండలాల నుండి కాంగ్రెస్, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉండటంతో తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష కేసీఆర్ అని గుర్తించిన నాయకులు బిఆర్ఎస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని వేముల తెలిపారు.

## హైదరాబాద్‌కు బయలుదేరిన

# నందిపేట్ కాంగ్రెస్ శ్రేణులు

ఆర్మూర్, : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుల సమావేశానికి, ఆర్మూర్ అసెంబ్లీ రథసారథి పొద్దుటూరి వినయ్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు నందిపేట్ మండల అధ్యక్షుడు మంద మహిపాల్ నేతృత్వంలో భారీగా కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భీంగల్‌లో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

బోధన్, : భీంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ లను పోలీస్ స్టేషన్ కు పిలిచి ఎస్సై సందీప్ కౌన్సిలింగ్ నిర్వహించారు. రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ఇతర విషయాలలో ఎక్కడా తల దూర్చవద్దని, గొడవల జోలికి వెళ్లవద్దని విధిగా పిలవగానే పీఎస్ లో హాజరు కావాలని ఎస్సై రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## షాద్ నగర్‌లో ఘనంగా

# మాజీ సీఎం రోశయ్య జయంతి వేడుకలు



షాద్‌నగర్,: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మలిపెద్ది శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి రోషయ్య విగ్రహానికి ఎమ్మెల్యే శంకర్ స్థానిక నేతలతో కలిసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునీత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## కారులో చెలరేగిన మంటలు..

# తప్పిన ప్రమాదం

శేరిలింగంపల్లి,: హైదరాబాద్‌లోని మైలార్‌దేవ్‌పల్లి సమీపంలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. BPCL పెట్రోల్ పంప్‌లో ఆయిల్ కొట్టించాక.. ఓ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే బీపీసీఎల్ లిమిటెడ్ సిబ్బంది స్పందించి.. మంటలను ఆర్పేశారు. సిబ్బంది చాలా చాకచక్యంగా వ్యవహరించడం వల్లే పెను ప్రమాదం తప్పింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు షాక్ అవుతున్నారు.

# హిమాచల్‌లో జల ప్రళయం

పూర్తిగా నాశనమైందని అధికారులు తెలిపారు. బాధితుల కోసం సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, భారత వైమానిక దళం హెలికాప్టర్ల ద్వారా ఆహార ప్యాకెట్లను జారవిడుస్తున్నారు.
రాష్ట్రవ్యాప్తంగా 250కి పైగా రోడ్లు మూసుకుపోగా, 500కు పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, సుమారు 700 తాగునీటి పథకాలు దెబ్బతిన్నాయి. మరోవైపు, సిమ్లాలోనూ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. "భారీగా వర్షం కురుస్తోంది. మా తరగతి గదుల్లోకి నీళ్లు వస్తున్నాయి. బట్టలు, పుస్తకాలు తడిసిపోతున్నాయి. ఇళ్ల దగ్గరే ఉండమని మా టీచర్లు చెబుతున్నారు. పాఠశాల చుట్టూ ఉన్న చెట్లు ఎప్పుడు కూలిపోతాయోనని భయంగా ఉంది" అని సిమ్లాకు చెందిన తనుజా ఠాకూర్ అనే విద్యార్థిని తన ఆవేదనను వ్యక్తం చేసింది. రాష్ట్ర, కేంద్ర బలగాలు (ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్), పోలీసులు, హోంగార్డులు సమన్వయంతో సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. 7వ తేదీ వరకు రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

# స్థానిక పోరులో కాంగ్రెస్ కార్యకర్తల గెలుపు బాధ్యత నాదే

చేయాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీని పలచన చేయడానికి, ప్రజల్లో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయడానికి సోషల్ మీడియా వేదికగా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు రేవంత్ రెడ్డి. వాళ్లెవరూ తెలంగాణలో కానీ దేశంలో ఉండటం లేదన్నారు. విదేశాల్లో ఉంటూ ఇక్కడి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారని తెలిపారు. వాటికి గట్టిగానే కౌంటర్ ఇవ్వాలని చెప్పారు. ప్రతి ఒక్క నాయకుడు కూడా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని ప్రజల్లో తిరుగుతూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని అన్నారు. కాంగ్రెస్ శ్రేణుల దెబ్బకు కల్వకుంట గడీలు కుంటలు కుంటలు అయిపోవాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్‌కు అధికారం మూన్నాళ్ల ముచ్చటే అని ఎద్దేవా చేశారని, వారిలో వారు కొట్టుకొని ప్రభుత్వాన్ని పడగొట్టేస్తారని విశ్లేషణలు చేశారని రేవంత్ గుర్తు చేశారు. కానీ విజయవంతంగా ప్రజలకు మంచి పాలన అందిస్తున్నామని తెలిపారు. విఫలం అవుతామని ఎదురు చూసిన వాళ్లకు ఇది ఎదురుదెబ్బ అని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయలేమని కూడా సవాళ్లు చేశారని తెలిపారు. విజయవంతంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని వివరించారు. రైతుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని అభిప్రాయపడ్డారు.వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనంటూ నాటి సీఎం ప్రకటించారని తాము మాత్రం ఎంత వరి వేస్తే అంత బోనస్ ఇస్తామనని చెప్పి రైతులను రాజులుగా చేశామన్నారు. మహిళలకు కూడా పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వారికి పథకాలు అందించడమే కాకుండా వారిని వ్యాపారవేత్తలుగా కూడా మారుస్తున్నామని అన్నారు. అన్నింటినీ వారినే భాగస్వాములను చేస్తున్నట్టు వివరించారు.ఆనాడు ఇందిరమ్మ పేదలను దృష్టిలో ఉంచుకొని ఇళ్ళు, భూములు ఇచ్చిందని.. ప్రతి పేదవాని ఇంట్లో ఏదో రకంగా ఇందిరమ్మ పేరు వినిపిస్తూనే ఉందని తెలిపారు. అందుకే తాము ఎలాంటి పథకాలు మొదలు పెట్టినా ఇందిరమ్మ పేరు పెడతామని, పేదవాళ్ళ కడుపు నింపే అన్నపూర్ణ క్యాంటీన్లకు ఇందిరమ్మ పేరు పెడితే ప్రతిపక్షాలు నానా యాగీ చేస్తున్నాయని మండిపడ్డారు. ఇందిరమ్మ వలెనే, ఆడపడుచులను తాము గౌరవిస్తామని.. అన్ని పథకాలలో మహిళలకే పెద్ద పీట వేస్తామని అన్నారు. యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూనే వారిలో స్కిల్‌ను కూడా డెవలప్ చేస్తున్నట్టు వెల్లడించారు. దీని కోసం ప్రత్యేక యూనివర్శిటీ ఏర్పాటు చేశామన్నారు.తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ఢిల్లీ నుంచి మోదీ, రాష్ట్రం నుంచి కేసీఆర్ ఎవరైనా వస్తే చర్చకు సిద్ధమని అన్నారు రేవంత్ రెడ్డి. తెలంగాణ ప్రజలను ఉన్నంత నిలిపేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని అన్నారు. నాడు ఇందిర ఆశయాలకు తగ్గట్టుగానే సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తున్నామని వివరించారు. నేడు ప్రతి రైతులు ఎంతోకొంత భూమి సాగు చేస్తున్నాడంటే నాడు ఇందిరా గాంధీ చేసిన సంస్కరణలే కారణమని అన్నారు. అందుకే అలాంటి ఇందిర పేరును ఐదు రూపాయల భోజన పథకానికి పెడితే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. వారిని బట్టలు ఊడదీసి కొడితే ఇందిరమ్మ గొప్పతనం తెలుస్తుందని ఘాటుగా స్పందించారు.

## అల్లూరి వంటి గొప్ప యోధుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది

కోసం అల్లూరి వంటి గొప్ప వీరుడిని ఆంధ్రప్రదేశ్ అందించింది. అడవి నుంచి విప్లవ జ్వాలను రగిలించి, గెరిల్లా యుద్ధ నైపుణ్యాలతో బ్రిటిష్ వారిని గడగడలాడించిన ధీశాలి ఆయన" అని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల కోసం, వారి ఆత్మగౌరవం కోసం అల్లూరి వీరోచితంగా పోరాడారని అన్నారు. "బానిసత్వంతో కాకుండా ఆత్మాభిమానంతో బతకాలని అల్లూరి జీవితం మనకు నేర్పుతుంది" అని పేర్కొన్నారు. ఆయన జన్మించిన గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని క్షత్రియ సేవా సమితి (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్), భారత ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా నిర్వహించాయి.

## పాకిస్థాన్‌ను ప్రయోగశాలగా వాడుకుంటున్న చైనా

సంబంధించిన సమాచారాన్ని బీజింగ్ ఎప్పటికప్పుడు ఇస్లామాబాద్‌కు చేరవేసిందని సింగ్ తెలిపారు. పాకిస్థాన్‌కు చైనాతో పాటు టర్కీ నుంచి కూడా మద్దతు లభిస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' సమయంలో భారత క్షిపణులను అడ్డుకోవడంలో పాక్ వద్ద ఉన్న చైనా తయారీ హెచ్‌క్యూ–9, ఎల్‌వై–80 రక్షణ వ్యవస్థలు పూర్తిగా విఫలమైన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. స్టాక్‌హోం ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ గణాంకాల ప్రకారం, 2020–2024 మధ్య చైనా ఆయుధ ఎగుమతుల్లో 63 శాతం ఒక్క పాకిస్థాన్‌కే చేరాయి. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా–పాక్ సైనిక బంధంపై భారత సైన్యం నిశితంగా దృష్టి సారించింది.

# ఆసుపత్రి నుంచే కేసీఆర్ రాజకీయ సమీక్ష

ఆస్పత్రికి వచ్చారు. ఆయనకు పరీక్షలు చేసిన డాక్టర్లు రెండు రోజులు ఆస్పత్రిలో అడ్మిట్ కావాలని సూచించారు. సుగర్ లెవల్స్ ఎక్కువగా సోడియం లెవల్స్ తక్కువగా ఉన్నట్లుగా పరీక్షల్లో తేలడంతో వాటిని సాధారణ స్థాయికి తెచ్చే ట్రీట్ మెంట్ ఇచ్చినట్లుగా మెడికల్ బులెటిన్ విడుదల చేశారు. ఉదయం కేటీఆర్ కూడా కేసీఆర్ ఆరోగ్యంపై ట్వీట్ చేశారు. సాధారణ చెకప్ కోసం ఆస్పత్రికి వెళ్లారని రెండు రోజులు ఆస్పత్రిలో ఉండమని డాక్టర్లు సూచించారని తెలిపారు. అంతకు ముందు ఉదయం కల్వకుంట్ల కవిత కూడా కేసీఆర్ ను పరామర్శించి వెళ్లారు. మాజీ మంత్రి మల్లారెడ్డి కూడా కేసీఆర్ ను పరామర్శించారు. మేమిద్దరం కలిసి టిఫిన్ చేశారని కేసీఆర్ కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవని మల్లారెడ్డి తెలిపారు. కేసీఆర్ ఇటీవల పలుమార్లు ఏఐజీ ఆస్పత్రిలో టెస్టులు చేయించుకున్నారు. నందినగర్ నివాసంలో మూడు రోజుల పాటు ఉండి, పరగడుపున చేయించుకోవాల్సిన టెస్టులను చేయించుకున్నారు. వయసు కారణంగా వచ్చిన కొన్ని సమస్యల కారణంగా ఇబ్బంది పడుతున్నట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ మళ్లీ ప్రజా సమస్యలపై పోరాటానికి రాజకీయంగా మళ్లీ యాక్టివ్ అయ్యేందుకు కసరత్తు చేస్తున్నారు. బనకచర్ల ఇష్యూతో పాటు ప్రాజెక్టుల అంశంపై ఇటీవల అధ్యయనం చేస్తున్నారు. ఆయన ప్రజల్లోకి వెళ్లేందుకు ప్రాజెక్టుల అంశాన్ని టేకప్ చేస్తున్నట్లుగా భావిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేసీఆర్ రజతోత్సవ సభలో మాత్రమే ప్రసంగించారు. పూర్తి స్థాయిలో రంగంలోకి దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# మేం మద్దతిచ్చినా..

## పాకిస్థాన్‌తో యుద్ధాన్ని మోదీ ఆపేశారు

ప్రతి కార్యకర్త కలిసిగట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారని విమర్శించారు. "జై బాపు, జై భీమ్, జై సంవిధాన్" అనే కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో భాగంగా ఈ సభను నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు 50కిపైగా కేంద్ర సంస్థలు వచ్చాయని గుర్తు చేశారు. ప్రధాని మోదీ తెలంగాణకు 11ఏళ్లలో ఏమీ ఇచ్చారో చెప్పాలన్నారు. మోదీ ప్రజలకు చెప్పేవన్నీ అబద్ధాలేనన్నారు. తెలంగాణలో కులగణన దేశానికి రోల్ మోడల్ అని ఖర్గే తెలిపారు. పేదలకు సన్నబియ్యం, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇలా కాంగ్రెస్ ఏం చెప్పిందో అది తప్పకుండా చేసిందని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు పోరాడతామని కాంగ్రెస్ అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. మోదీ, అమిత్ షా చాలా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని కానీ వాళ్లు దేశానికి, తెలంగాణకు ఏమీ చేయలేదని నెహ్రూ, ఇందిరా గాంధీ హయాంలోనే దేశం చాలా అభివృద్ధి చెందిందని తెలిపారు.పాకిస్తాన్ ను ఏమో చేశామని చెప్పుకుంటున్న బీజేపీ నేతలు, యుద్ధాన్ని ఎందుకు ఆపారో చెప్పాలని ఖర్గే సవాల్ చేశారు. అమెరికా యుద్ధ నౌకల్ని పంపినా ఇందిరా బెదరలేదన్నారు. ఇందిరాగాంధీ పాకిస్తాన్ ను రెండు ముక్కలు చేశారని, మోదీ ఏం చేశారని ప్రశ్నించారు. 42 దేశాల్లో పర్యటించిన మోదీ ఇండియాలోని మణిపూర్ లో ఎందుకు పర్యటించడం లేదని నిలదీశారు. బీహార్ ఎన్నికల మీదున్న శ్రద్ధ దేశ భద్రత మీద లేదన్నారు. దేశం కోసం కాంగ్రెస్ లో చాలామంది ప్రాణాలు ఇచ్చారని, అలాంటివాళ్లు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లో ఉంటే చూపించాలని సవాల్ చేశారు. రాజ్యాంగం నుంచి దమ్ముంటే సెక్యూలర్, సోషలిస్ట్ పదాలను తీసేయాలన్నారు. సభకు ముందు, ఖర్గే గాంధీ భవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మరియు రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశాలలో పాల్గొన్నారు. ఈ సమావేశాలలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, స్థానిక ఎన్నికల సన్నాహాలు, కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క 18 నెలల పనితీరును సమీక్షించారు.

ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శనివారం 5, జులై 2025
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

### ఎంపీ త్వరగా కోలుకోవాలని

# అమ్మవారి కుంకుమార్చన..








**మెదక్ జూలై 04 (ప్రజా స్వరం)** మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు త్వరగా కోలుకుని ప్రజాసేవలోకి రావాలని శుక్రవారం కొల్చారం మండల బిజెపి నాయకుల ఏడుపాయల అమ్మవారి దర్శించుకుని ఎంపీ రఘునందన్ రావు పేరు పైన కుంకుమార్చన చేపించారు. అనంతరం ఇటీవల కాలు శాస్త్ర చికిత్స తీసుకొని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎంపీ నివాసంలో పరామర్శించి వారికి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఘన్పూర్ హరీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శేఖర్ యాదవ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు రవి గౌడ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి చిట్కుల గిరి, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు పూల్ సింగ్, బిజెపి జిల్లా నాయకులు పల్వంచ రాజేందర్ గౌడ్, పుట్టి ప్రకాష్,మండల సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## బొల్లారం మున్సిపాలిటీలో అంతక్రియలకు ఆర్థిక సాయం అందించిన కేజేఆర్



**జిన్నారం జూన్ 04 (ప్రజాస్వరం) :** ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ ఎస్సీ కాలనీలో బీహార్ రాష్ట్రానికి చెందిన గోవింద్ మిశ్రా గత 20 సంవత్సరాలుగా బొల్లారంలో జీవిస్తున్నాడు. ఇతడు గురువారం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. నిన్న రాత్రి కాలనీవాసులు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ని కలిసి బీహార్ చెందిన గోవింద్ మిశ్రా అనే కార్మికుడు చనిపోయాడు సార్ కాబట్టి ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెళ్లి అతని మృత దేహాన్ని చూసి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని ముగ్గురు పిల్లలు చూసి చలించి ఆ కుటుంబానికి అంత్యక్రియల కోసం, అలాగే మీ పిల్లలు చదువుకున్నప్పుడు ఏదైనా సాయం చేస్తా అని చెప్పడం జరిగింది. తనవంతుగా పదివేల రూపాయలు అందించారు.అనంతరం కాలనీవాసులు ఆనంద్ కృష్ణారెడ్డి తో మాట్లాడుతూ చెప్పగానే వచ్చి మీరు పేద కుటుంబాన్ని ఆదుకున్నందుకు కృతజ్ఞతలు చెప్పారు. ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఒక మనిషి కష్టాలు ఉన్నప్పుడు ఇంకో మనిషి ఆదుకోవాలని మా నాన్నగారు ఎప్పుడూ చెప్పేవారు అన్నారు. కార్మిక సోదరులందరికీ నాకు విన్నపం దయచేసి మీకు ,మీ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు. చనిపోయిన తర్వాత భార్య పిల్లలు అనాధలుగా కాకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ చేసుకొని కుటుంబానికి మేలు జరిగేలా చూడాలని అందరికి చేతులు జోడించి అభ్యర్థిస్తున్నట్లు ఆనంద్ కృష్ణారెడ్డి చెప్పారు.

### హైదరాబాద్ బయలుదేరిన

## జడ్చర్ల కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల, : హైదరాబాదులో నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సమ్మేళనానికి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు జడ్చర్ల నియోజకవర్గ కేంద్రం నుండి శుక్రవారం నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో భాగంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారని అన్నారు.

## అగ్నిప్రమాదం 100 నాటు కోళ్లు మృతి


నారాయణపేట,: నారాయణపేట జిల్లా ఉట్కూరు మండలం పెద్ద పోర్ల గ్రామంలో అగ్నిప్రమాదంలో 100 నాటు కోళ్లు మృతి చెందాయి. సాపాలి లాచప్ప అనే రైతుకు చెందిన రెండు కాడేద్దులు, 100 నాటు కోళ్లు ఉన్నాయి. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు 100 కోళ్లు మృతి చెందాయి. ఈ ప్రమాదంలో తన ద్విచక్ర వాహనం పూర్తిగా కాలిపోయిందని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

### ఘనంగా మాజీ ముఖ్యమంత్రి

## జయంతి వేడుకలు

నల్లగొండ, : నల్గొండ జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొనిజేటి రోశయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ తో పాటు పలువురు పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళు లర్పించారు.

## దుకాణ సముదాయాలను ప్రారంభించిన ఇంచార్జీ బిషప్...




**మెదక్ జూలై 04 (ప్రజా స్వరం)** మెదక్ సీఎస్ఐ చర్చ్ ను అభివృద్ధి బాటలో నడిపిస్తున్నామని మెదక్ ఇంచార్జీ బిషప్ రూబెన్ మార్క్ తెలిపారు. నూతనంగా మెదక్ సీఎస్ఐ చర్చి ప్రాంగణంలో నిర్మించిన దుకాణ సముదాయాలను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎస్ఐ సంఘం అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. సీఎస్ఐ సంఘం సేవా కార్యక్రమాలు మరింత చేసేందుకు ప్రణాళికలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ విన్స్టన్, మెదక్ డయాసిస్ ట్రెజరర్ విమల్ సుకుమార్, మినిస్టీరియల్ సెక్రటరీ జయానంద్, లే సెక్రెటరీ ప్రభు కిరణ్ కుమార్, మెదక్ డిసిసి చైర్మన్ జార్జ్ ఎబినైజర్ రాజ్, ప్రాపర్టీ సెక్రటరీ మంత్రి సాల్మన్ రాజ్, మెదక్ ప్రెస్ బీటర్ ఇంచార్జీ శాంతయ్య, చర్చ్ కమిటీ సభ్యులు గంట సంపత్, గెలాన్ చిత్తరంజన్, సామ్సన్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సుదీర్ఘ కాలంగా ప్రజా సేవ లో ఉన్న వ్యక్తి రోశయ్య..

**మెదక్ జూలై 04 (ప్రజా స్వరం)** మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా పోలీసు యంత్రాంగం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు రోశయ్య చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు మాట్లాడుతూ రోశయ్య సుదీర్ఘ కాలంగా ప్రజాసేవలో నిమగ్నమై, చేసిన దేశసేవ, పరిపాలన పటిమ, నిష్కళంక రాజకీయ జీవితాన్ని స్మరించుకున్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో 16 సార్లు బడ్జెట్ ను ప్రవేశపెట్టారని అందులో వరుసగా 7 సార్లు ప్రవేశపెట్టారని ఇది దేశంలోనే రికార్డు అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి మరణం తరువాత రోశయ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. తన పదవీకాలంలో, రాష్ట్రానికి రాజకీయ స్థిరత్వాన్ని తీసుకురావడానికి ఉన్నతమైన కృషి చేశారని అన్నారు. ఆయన సేవా తత్వం, ప్రజలపట్ల కలిగిన కట్టుబాటు ప్రతి అధికారికి ప్రేరణగా నిలవాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, సైబర్ క్రైమ్



డీఎస్పీ సుభాష్ చంద్ర బోస్, ఏఆర్ డీఎస్పీ రంగనాయక్, ఆర్ఐ లు రామకృష్ణ, శైలేందర్, ఏఓ మని సిబ్బంది పాల్గొన్నారు.

### కొణిజేటి రోశయ్య ప్రజా ప్రతినిధిగా

# గొప్ప సేవలు అందించారు.

### కలెక్టర్ రాహుల్ రాజ్.






**మెదక్ జూలై 04 (ప్రజా స్వరం)** కొణిజేటి రోశయ్య ప్రజా ప్రతినిధిగా గొప్ప సేవలు అందించారని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా యువజన క్రీడలు శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొని రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా, ఇతర రాష్ట్రాలకు గవర్నర్ గా విశిష్టమైన సేవలు అందించారని తెలిపారు. రోశయ్య రాజకీయ జీవితమంతా ప్రజల సంక్షేమం, నిస్వార్థ సేవకే అంకితమైందని ఆయన సేవలను గుర్తు చేశారు. ఆచరణలో సాధారణత, పరిపాలనలో ప్రతిభ ఆయన ప్రత్యేకతని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది రోశయ్య సేవల్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్ డిఆర్ఓ భుజంగరావు, యువజన క్రీడల నిర్వహణ అధికారి దామోదర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

### సకల సౌకర్యాలు మెరుగు దిశగా

# సంక్షేమ పాఠశాలలు, కళాశాలలు...

### బాలిక విద్యను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యం... జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జూలై 04 (ప్రజా స్వరం)** సంక్షేమ హాస్టల్ కళాశాలలో వసతులు మెరుగుపరిచి కార్పొరేట్ ది స్థాయి దీటుగా నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో విస్తృతంగా పర్యటించి వివిధ సంక్షేమ పాఠశాలలు కళాశాలలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న బోధనా విధానాన్ని, మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినుల ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సంక్షేమ హాస్టల్ కళాశాలలో వసతులు మెరుగుపరిచి కార్పొరేట్ ది స్థాయి దీటుగా నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు పోతుందని దానికి అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా సంక్షేమ కళాశాలలను సందర్శించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. మరుగుదొడ్ల నిర్మాణం, వసతి సౌకర్యం, సమస్యలను సంబంధిత పర్యటనల ద్వారా తెలుసుకొని సౌకర్యాలు మెరుగు దిశగా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. అనంతరం మెనూ కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు.



ఉన్నత ప్రాథమిక స్థాయిలలో ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా, అందుబాటులో ఉండేలా చేయడం లక్ష్యం అన్నారు. విద్యార్థినిల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

## మేడ్చల్, రంగారెడ్డి, వికారాబాద్

హైదరాబాద్ శనివారం 5, జులై 2025


### మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా పై

# ఉక్కుపాదం మోపాలి..

**అధికారులు అధికారులు బాధ్యతగా పని చేయాలి...**

**జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధి చూపాలి...**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్...**



**మెదక్ జూలై 04 (ప్రజా స్వరం)** మాదకద్రవ్యాల వినియోగం, రవాణాపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత అధికారులు అధికారులు బాధ్యతగా పని చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం మెదక్ జిల్లా సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజానికి చీడ పురుగులా మారిన మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి సమిష్టి కృషి చేసి యువత, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై పోలీస్ శాఖ, ఆబ్కారీ శాఖలతో కలిసి మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రేపటి సమాజ నిర్మాతలైన యువత డ్రగ్స్ మహమ్మారి భారిన పడకుండా కాపాడవలసిన బాధ్యత మనందరిపైనా ఉందని, యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబీకులు పొందే దుఃఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుంచి దూరంగా ఉండేలా విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధానికి పోలీస్‌శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని, గంజాయి సాగు, వినియోగం, రవాణాకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేసి ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. గంజాయి సాగు చేయొద్దని ఏఈవోలతో రైతులకు అవగాహన కల్పించాలని, సాగుచేసే వారిపై కేసులు నమోదు చేసి వారి ఆస్తులు జప్తు చేస్తామని హెచ్చరికలు జారీ చేయాలన్నారు. ఎక్సైజ్ తదితర శాఖలకు పోలీసుశాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇంటర్మీడియట్ అధికారి మాధవి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పోలీసు యంత్రాంగం, వ్యవసాయ, రవాణా, విద్య, ఎక్సైజ్, అటవీ తదితరశాఖల అధికారులు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఎస్పీలు, పాల్గొన్నారు.

### హైదరాబాద్ సభకు బయలుదేరిన

## ఆదిలాబాద్ కాంగ్రెస్ శ్రేణులు




ఆదిలాబాద్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియం నిర్వహిస్తున్న మల్లికార్జున ఖర్గే బహిరంగ సభకు ఆ పార్టీ శ్రేణులు ఆదిలాబాద్ నుంచి శుక్రవారం భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ప్రత్యేక వాహనాలలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి, నాయకులు కొండూరి రవి, సంతోష్, తదితరులున్నారు.

## సమాజాభివృద్ధి కోసం లక్కీశ త్యాగం

బోథ్,: లంబాడి-బంజారా సమాజ అభివృద్ధి కోసం లక్కీశ బంజారా ఎంతో త్యాగం చేశారని మాజీ సర్పంచి గజానంద్ నాయక్ అన్నారు. శుక్రవారం నార్నూర్ మండల కేంద్రంలో లక్కీశ బంజారా 445వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో %ూూజూ% చైర్మన్ సురేష్ ఆడే, నర్సింగ్ మొరే, సికిందర్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### నిర్మల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య

## వర్ధంతి కార్యక్రమం

నిర్మల్, : నిర్మల్ కలెక్టరేట్‌లో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. దొడ్డి కొమురయ్య శ్రామిక ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడని, ఆయన ఆదర్శాలను నేటి తరం భావి ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, అధికారులు నరసింహ, రమణ, విష్ణు, శ్రీకాంత్, రాజేశ్వర్ ఉన్నారు

## సర్కారు దవాఖానాలో ఐద్వా పర్యటన.!

సత్తుపల్లి,: పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికు ఆర్టీసీ బస్ స్టాండు దూరంగా ఉండటం చేత ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇబ్బందిగా ఉందని సర్కారు దవాఖానా వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా నేత శీలం కరుణ బృందం అధికారులను కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగులతో మాట్లాడి ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తాం

ఖమ్మం, : ఖమ్మం కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమ శాఖ జిల్లా ప్రత్యేక అధికారిణి జ్యోతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ.. పూలే జయంతి నాటికి ఆయన చిత్రపటాలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు అందిస్తామని శుక్రవారం తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెదేపల్లి కృష్ణమాచారి ఉన్నారు.

## మధిర మండల కాంగ్రెస్ నేతలు చలో హైదరాబాద్

మధిర, : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు శుక్రవారం హైదరాబాద్ %ూదీ% స్టేడియంలో జరగనున్న గ్రామ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షులు భారీ బహిరగ సభలో పాల్గొనేందుకు మధిర మండలం నుంచి బస్సులను, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## వరదలపై ముందస్తు జాగ్రత్తలు అవసరం

పాలేరు, : వర్షాలు కురుస్తున్న నేపథ్యాన మున్నేరు వరదలపై అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని %ఖవీజ% కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు. ఖమ్మం కాల్వొడ్డు వద్ద మున్నేరు లోతట్టు ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వరదను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలించేలా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వలంటీర్లను మొహరించాలని సూచించారు.

### కాంగ్రెస్ నాయకులు

# చలో హైదరాబాద్

వైరా, : సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ఆదేశాల మేరకు తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ అధ్యక్షతన శుక్రవారం గ్రామస్థాయి నేతలతో హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియంలో జరిగే మీటింగ్ కార్యక్రమానికి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### తప్పుడు కేసు పెట్టడం వల్లే

## చనిపోతున్నా అంటూ యువకుడు సూసైడ్

ములుగు, : ములుగు జిల్లా చల్వాయిలో విషాదం చోటు చేసుకుంది. సోషల్ మీడియా పోస్టులపై వివాదం నేపథ్యంలో చుక్కా రమేశ్ (29) ఆత్మహత్య చేసుకున్నాడు. ఇందిరమ్మ ఇల్లు పొందలేదని ఆవేదనకు గురైన రమేశ్ వాట్సాప్ గ్రూపులో లబ్ధిదారుల వివరాలు పోస్ట్ చేస్తూ వచ్చాడు. ఒక పోస్టుపై వాగ్వాదం ఏర్పడటంతో పోలీసులు హెచ్చరించగా, రమేశ్ మనస్తాపంతో ఉరివేసుకున్నాడు. 'నాపై తప్పుడు కేసు పెట్టడంతో చనిపోతున్నాను' అని సూసైడ్ నోట్ రాశాడు.

### బాధిత కుటుంబానికి

## ఎల్ ఓసి అందజేసిన ఎమ్మెల్యే

వర్ధన్నపేట,: వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం ఐనవోలు మండల పరిధిలోని వనమాలకనపర్తి చెందిన సింగారపు మొండయ్య కుమార్తె సింగారపు ప్రియాంజలి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న క్రమంలో కేఆర్ నాగరాజు ప్రత్యేక చొరతో బాధిత కుటుంబానికి రూ. 2, 25, 000/-ల (రెండు లక్షల 25 వేల రూజ ) కాపీని శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

### చలో హైదరాబాద్‌కు తరలి వెళ్లిన

## కాంగ్రెస్ మండల నాయకులు

మహబూబాబాద్,: గ్రామ కమిటీ అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తల సమ్మేళనానికి చలో హైదరాబాద్ కు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, సోషల్ మీడియా విభాగం, యువజన నాయకులు తరలి వెళ్లారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

నర్సంపేట, : నిరుద్యోగ సమస్యలపై ఉద్యోగ నోటిఫికేషన్లు వెంటనే విడుదల చేయాలని ఛలో సెక్రటేరియట్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సంపేటలో బీఆర్ఎస్వీ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు దేవోజు హేమంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మొదటి 2 సంవత్సరాల్లోనే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని అన్నారు.

## నల్గొండలో స్కూల్ విద్యార్థుల ధర్నా

మునుగోడ,: బెస్ట్ అవైలబుల్ స్కీం కింద సీటు వచ్చిన విద్యార్థులకు స్కూల్ బుక్స్ ఇవ్వట్లేదని, స్కూల్ ఫీజు కట్టాలని డిమాండ్ చేస్తున్నారని నల్గొండలోని ఆల్ఫా స్కూల్ ముందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు శుక్రవారం ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ నరసింహ ఫీజులు కట్టాలని విద్యార్థులకు చెబుతున్నారని, దానికి నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నాం అని వారు తెలిపారు

# పాశమైలారం ఘటన..

పటాన్‌చెరు, : పాశమైలారం సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనపై కలెక్టర్ ప్రావీణ్య ప్రకటన విడుదల చేశారు. ప్రమాదం నుంచి 61 మంది సురక్షితంగా బయటపడ్డారని, 38 మంది మృతి చెందారని వెల్లడించారు. ఇప్పటి వరకు 31 మంది మృతదేహాలను గుర్తించినట్లు తెలిపారు. ఆసుపత్రి నుంచి ఇప్పటివరకు 12 మందిని డిశ్చార్జ్ చేసినట్లు తెలిపారు. 23 మంది చికిత్స పొందుతున్నారని, ఇంకా 9 మంది కార్మికుల ఆచూకీ తెలియలేదన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

మెదక్, : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు పడాలపల్లిలో మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ సమక్షంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు. లబ్ధిదారుడు లంబ శ్రీనివాస్ తండ్రి కిష్టయ్యకి 60 వేల రూపాయలు చెక్కుని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు లంబరాజు యాదవ్, మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, గ్రామ పెద్దలు, గ్రామ యువకులు, తదితరులు పాల్గొన్నారు.

### బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులతో

## మాట్లాడిన ఎమ్మెల్యే

దుబ్బాక, : చేగుంట నుండి భూంపల్లి వస్తున్న క్రమంలో ఇబ్రహీంపూర్ వద్ద ఆర్టీసీ బస్సును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ప్రయాణిస్తున్న వారితో బస్సు సౌకర్యం గురించి మాట్లాడారు. సమయానికి బస్సులు రావడంలేదని ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సరిపడా బస్సులు లేకపోవడంతో ఉచిత ప్రయాణం కష్టంగా మారిందన్నారు.

## విధులను సమర్థవంతంగా నిర్వహించాలి

సిద్దిపేట, : ఎవరికి కేటాయించిన విధులను వారు సమర్థవంతంగా నిర్వహించాలని ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు.

సిద్దిపేట త్రీటౌన్ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.

## హైదరాబాద్ కు వెళ్లిన లక్షెట్టిపేట నాయకులు

ఖానాపూర్, : హైదరాబాదులో జరిగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సభకు లక్షెట్టిపేట తాలూకాతో పాటు ఖానాపూర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వెళ్లారు. స్థానిక సంస్థలను దృష్టిలో పెట్టుకుని నిర్వహించే రాష్ట్ర మహాసభకు శుక్రవారం వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక బస్సులలో హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

## గ్రామాలలో కొనసాగుతున్న పీర్ల పండగ

ముథోల్, : జన్నారం మండలంలోని పలు గ్రామాలలో పీర్ల పండుగ భక్తిశ్రద్ధల మధ్య ప్రజలు నిర్వహించుకుంటున్నారు. మొహరంను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో నిర్వాహకులు పీర్లను ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రజలు మొక్కలు తీర్చుకున్నారు. మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగని నిర్వాహకులు వెల్లడించారు. గ్రామాలలో అగ్నిగుండం చుట్టూ భక్తులు, ప్రజలు తిరుగుతూ మొక్కులు సమర్పించారు.

## చిన్నారుల" తెలంగాణ బోనాల జాతర" ర్యాలీ

చొప్పదండి,: చొప్పదండి పట్టణంలో శుక్రవారం ఒక ప్రైవేటు పాఠశాల విద్యార్థులు "తెలంగాణ బోనాల జాతర" ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు బోనాలతో, పిల్లలు పెద్దల వేషధారణతో ఆడుతూ పాడుతూ కనువిందు చేశారు. తెలంగాణలో బోనాల పండుగ విశిష్టతను తెలిపే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది.

## దొడ్డి కొమురయ్య వర్ధంతి



కరీంనగర్,: కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణ కేంద్రంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం కమిటీ సభ్యులు, కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెక్ డ్యామ్ నిర్మాణానికి స్థల పరిశీలన

సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గోరంటాలలో లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి స్థలాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద లోతు వాగు వద్ద చెక్ డ్యాం నిర్మాణానికి సర్వే చేయాలని, నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### ఇండ్లు త్వరగా పూర్తి చేసుకుని

## ప్రభుత్వ సాయం పొందండి

మానకొండూరు, : ఇందిరమ్మ ఇండ్లు త్వరగా నిర్మించు కోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం పొందాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. గంభీరావుపేట మండలం గోరంటాల, ఎల్లారెడ్డిపేట మండలం గుండారం, వీర్నపల్లి మండలాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.


%Edited, Printed, Published and Owned by PURAM MAHESHWAR Printed at HARI HARA ART PRINTERS,H.No.6-185,Toopran,Dist.Medak, Telangana-502336. and Published at H.No. 4-50/18,Kallakal, Vill-Kallakal,(PO). Kadlakal,(M) Manoharabad, Dist.Medak-Telangana -502336. Editor: PURAM MAHESHWAR. RNI. No:TELTEL/2006/17154. Cell:800860999